క్లుప్తంగా

నేడు పీఏసీఎస్ కార్యవర్గ సమావేశం

నేరడిగొండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు సంఘం సీఈవో బారే నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 1 నుంచి 2024 మార్చి 14 వరకు జమ, ఖర్చు ఆమోదించడం జరుగుతుందని, దీంతోపాటు రుణాల మంజూరు, రికవరీ, మహాజన సభ తేదీ నిర్ణయం, తదితర అంశాల గురించి చర్చిస్తామన్నారు. సంఘ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

నార్నూర్: గాదిగూడ మండలంలోని గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ ఎంపీపీ రాథోడ్ గోవింద్‌నాయక్ అన్నారు. గురువారం గాదిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉట్నూర్ నుంచి గాదిగూడ మండలంలోని కొలామా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఆర్టీసీ బస్సులు నడవలేక పోవడంతో ప్రయాణానికి గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద బోథ్ సీఐ రమేశ్ గురువారం వాహనాలను తనిఖీ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై రాము, పోలీసు సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇంద్రవెల్లి: ఏకలవ్య పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కాంబ్లే అనిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024– 25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. వివరాలను ఏకలవ్య గురుకుల విద్యాలయాల సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈనెల 22లోగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

మైక్‌సెట్ అందజేత

బేల: మండలంలోని సైద్‌పూర్ గ్రామంలోని ఎస్టీ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రముఖ కవి, రచయిత ఉదారి నారాయణ, రంగారెడ్డి జిల్లాలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గడ్డం సులోచనల తరపున గురువారం గిరిజన విద్యార్థుల కోసం మైక్‌సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రూపావత్ గణేష్‌కుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ మెంతెం సురేశ్, ఉపాధ్యాయులు, పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

పూలాజీ బాబా చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ పూలాజీ బాబా మార్గంలో నడవాలని ఆదివాసీ ఆంధ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాకురే రాందాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పరమహంస సద్గురు పూలాజీ బాబా ధ్యాన మందిరం 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూలజీ బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ ఆంధ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాడే మారుతి, కమిటీ సభ్యులు జవాదే వామన్, పవన్, బాలరాజ్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సుహాసినీరెడ్డి

కైలాస్‌నగర్: జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ సుహాసినీ రెడ్డి గురువారం కలెక్టర్ రాజర్షిషాను తన కార్యాలయ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కొమురంభీం కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కేఆర్‌కే కాలనీలో మరుగుదొడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచించారు. గురువారం మండలంలోని మామిడిగూడ ఆశ్రమ పాఠశాలలో అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. బాలికల రక్త నమూనాలను సేకరించి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అంకోలి పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మత సుభాష్, సిబ్బంది ప్రేంసింగ్, ఇందుబాయి, రుక్మిణి, ప్రధానోపాధ్యాయురాలు సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని కేబీ కాలనీలో విద్యుత్ తీగలు భవనాలకు అనుకొని ప్రమాదకరంగా ఉన్నాయి. అదే విధంగా కాలనీలో మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజ్‌వీర్

నేరడిగొండ: అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా నేరడిగొండ, కుంటాల(బి) అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు బాలామృతంతో చేసిన పదార్థాలు, స్థానికంగా దొరికే పండ్లు, మొలకలు వచ్చిన విత్తనాలు, ఆకుకూరలు గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, తల్లులు, డ్వాక్రా మహిళలు, కిషోర బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

బజార్‌హత్నూర్: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. గురువారం మండలంలోని చిన్నహత్నూర్, బజార్ హత్నూర్ అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈసీసీఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటలు ఆడించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాధ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని సొనాల సెక్టార్ పరిధిలోని దేవుల్‌నాయక్ తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ విమల బాలింతలు, గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంకిషన్, అంగన్‌వాడీ టీచర్ సబిత, కమల, లక్ష్మి, రేణుక, గీత, కవిత, సుభద్ర, సురేఖ, లలిత, శ్రీదేవి, శోభ, ద్రౌపతి పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దళిత సంఘాల నేతలు

ఆదిలాబాద్‌రూరల్: మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని కుమరం భీం చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చేర్చి మాట ఇచ్చిన విధంగా మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్‌కు అత్యధిక బడ్జెట్ కేటాయించి మాదిగల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మోతే బారికరావు, నక్క రాందాస్, నాతరి సరోజా, లింగంపల్లి ప్రసన్నకుమార్, జువాక నరసింహులు, పెద్దింటి ప్రసాద్, తారా రవికుమార్, కత్తి గంగాధర్, మహేందర్, భూమన్న, బట్టు మహేందర్, మల్యాల సుందర్, నాందేవ్ పాల్గొన్నారు.

బోథ్: ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మండల ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ నారాయణ, సలేంద్ర శివయ్య, జుంగాల భోజన్న, ముత్యం, నాయుడు శ్రీనివాస్, గోండ్ల రమణ పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రసాదం అందజేస్తున్న పూజారి

తలమడుగు: మండలంలోని కుచులాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయ 28వ వార్షికోత్సవం పురస్కరించుకొని మూడు రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహించారు. ఈఉత్సవాలు గురువారం ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పల్లకి ఊరేగించారు. ఓం సాయి, శ్రీసాయి, జయ జయ సాయి, అంటూ.. భక్తులు నామస్మరణతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు దేవన్న, ఎంపీపీ, కల్యాణలక్ష్మి రాజేశ్వర్, నారాయణ, రవీందర్, ప్రభాకర్, దేవరావు, దీపక్, వామన్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



సమ్మె చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, రిమ్స్ కార్మికులు

ఎదులాపురం: రిమ్స్‌లో పని చేస్తున్న కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్, ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో రిమ్స్ ఎదుట సమ్మె చేస్తున్నారు. గురువారం కూడా సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. సంబంధిత క్రిష్ణ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ అగ్రిమెంట్ ప్రకారం ప్రకారం వేతనాలు చెల్లించడం లేదన్నారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కూడా జమ చేయాలని డిమాండ్ చేశారు. రిమ్స్ డైరెక్టర్ స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు కుంటాల రాములు, యూనియన్ నాయకులు ముజీబ్, రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఖాసీం, అధ్యక్షురాలు సంగీత, సీనియర్ నాయకులు లాస్మక్క, కమలమ్మ, గంగామణి, రవి, రాజేందర్‌సింగ్, శ్రీనివాస్, జక్కుల రాము, రుక్మిణి, ఇక్బాల్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్: పట్టణంలోని శ్రీశివభక్త మార్కండేయ ఆలయంలో గురువారం ఖానాపూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిల్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా భీమనాధి నరేశ్, కోశాధికారిగా కట్టెకోల నర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా రుద్ర శంకర్, సక్కారం శ్రీనివాస్, భీమనాథి గంగరాజం, ఉపాధ్యక్షుడిగా గొండాల శ్రీనివాస్, భోగ కిషన్, సామల గంగాధర్, ప్రచార కార్యదర్శిగా భోగ రాజేశ్వర్, సహాయ ప్రచార కార్యదర్శిగా భోగ నాగరాజు, సహాయ కార్యదర్శులుగా తాల్ల బీమేశ్, గడుదాస్ రవిచరణ్, కస్తూరి రాజేందర్‌లను ఎన్నుకున్నారు.

అల్లుకున్న బంధం



ఇచ్చోడ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన రెండు చెట్లు పెనవేసుకొని పెరుగుతున్నాయి. రావి చెట్టులో ఈత మొక్క మొలిచి వృక్షంగా మారింది. ప్రస్తుతం రావి చెట్టు కంటే ఎత్తుగా పెరిగింది. ఈ రెండు చెట్లు అటువైపు వెళ్తున్న చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. – ఇచ్చోడ

బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్‌గా నగేశ్

కైలాస్‌నగర్: తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌గా ఆదిలాబాద్ పట్టణం విద్యానగర్‌కు చెందిన గుడిపెల్లి నగేశ్ నియమాకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెల్లపు దుర్గారావు, కీర్తి యుగంధర్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం 16 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

నేటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

ఇచ్చోడ: పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు మండలంలోని పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారి గోవింద్‌నాయక్ తెలిపారు. ఈనెల 15న ముఖరా(కె), 16న ముఖరా(బి), 17న దేవుల్‌నాయక్‌తండా, 18న సాథ్‌నంబర్, ఇ స్లాంనగర్, 19న కోకస్‌మన్నూర్, 20న అడేగామ (బి), 21న అడేగామ(కె), 22న ఇచ్చోడ, 23న గుబ్బతండా, 24న గాంధీనగర్, 25న బోరిగామ, 26న కామగిరి, 27న జున్ని, 28న జామిడి, 29న గేర్జం, 30న జల్దా, 31న చించోలి, ఏప్రిల్ 1న దర్మంపూరి, 2న నవేగావ్, 3న దుబార్‌పేట్, 4న మాదపూర్, పట్వారిగూడ, 5న మేడిగూడ, మాన్కపూర్ గ్రామాల్లోని పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

భూమిపూజ

బోథ్: మండలంలోని కేశవ్‌గూడ, జైతుగూడ గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణానికి బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి గురువారం భూమిపూజ చేశారు. గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. అనంతరం ఘన్‌పూర్‌లో జగదాంబ దేవి, సేవాలాల్ ఆలయాల నిర్మాణానికి బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కోవ లక్ష్మణ్, కిషన్, కాశీరాం, ఏఎంసీ డైరెక్టర్ ఇస్రు పటేల్, అబ్రార్, మహేందర్, పోతన్న, విజయ్‌భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ఆదిలాబాద్‌టౌన్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్‌లో గురువారం వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు.

ఖానాపూర్ సీఐగా సైదారావు

ఖానాపూర్: ఖానాపూర్ నూతన సీఐగా సైదారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మల్టీపుల్ జోన్ –1 నుంచి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖానాపూర్ సర్కిల్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఖానాపూర్ సీఐగా పనిచేస్తున్న డి.మోహన్ మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి



వినతిపత్రం అందచేస్తున్న ఆదివాసీలు

ఉట్నూర్‌రూరల్: సర్వే నెంబర్ 42/43లో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆదివాసీ గిరిజనులు గురువారం ఐటీడీఏపీవో ఖుష్బూ గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2017 నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని ఆర్డీవో, తహసీల్దార్ సర్వే చేస్తామని అంటున్నారు తప్పా సర్వే చేయడం లేదని మండిపడ్డారు. నిరుపేదలమైన తమకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఆదివాసీ సంఘాల నాయకులు నిరంజన్, సుదర్శన్, కాశీరాం, నర్సింగ్, కొద్దు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌ఎస్పీ క్షమాపణ చెప్పాలి'



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: విశారదన్ మహరాజ్‌పై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అసత్య ఆరోపణలు ఖండిస్తున్నామని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆవరణలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పీడిత ప్రజల విముక్తి ప్రదాతల జయంత్సోవాల కరపత్రాలు ఆవిష్కరించారు. విశారదన్ మహరాజ్ మహనీయుల ఆలోచనలను, ఆశయాలను బతికించేందుకు ఉద్యమిస్తున్నాడని అన్నారు. అగ్రకుల పార్టీలతో చీకటి ఒప్పందాలు చేసుకుని, బహుజన సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తున్న ఆర్‌ఎస్పీ రాజకీయ సన్యాసం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బడుగు రాజేశ్వర్, దర్శనాల అశోక్, అగ్గి మల్ల నవీన్, దుమ్మటి సురేశ్, సాయి కుమార్, రామెల్లి సురేశ్, కిరణ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నేరడిగొండ: కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ చేతుల మీదుగా ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఉద్యోగాల ఊసే ఎత్తలేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు మరింత కష్టపడి పని చేసి, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. జాబ్ క్యాలెండర్ ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇస్తున్న శిక్షణ కా ర్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, జిల్లా కార్యదర్శులు గుడాల అనిష్, ఎల్మ వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు అశోక్‌రావు

నేరడిగొండ: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు అన్నారు. గురువారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా పరీక్షల కోసం సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించాలి

ఆదిలాబాద్‌రూరల్: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఒత్తిడిని జయించాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ కొలాం ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోవాలంటే పరీక్షల సన్నద్ధతపై స్పష్టత ఉండాలన్నారు. కఠినమైన పాఠ్యాంశాలను చదివేటప్పుడు ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ రావు, సిబ్బంది సురేందర్, మధుకర్, పొగాకు నియంత్రణ విభాగం సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని టీయూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదవి జవాబులు రాయాలన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ అధ్యక్షులు విఠల్, నాయకులు బాపురావు, జ్ఞానోబా, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఆదిలాబాద్‌రూరల్: పదో తరగతి పరీక్షల గడువు సమీపిస్తున్నందున వారిపై హెచ్‌డబ్ల్యూవోలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు అన్నారు. గురువారం జిల్లాలోని బీసీ అభివృద్ధి శాఖ హెచ్‌డబ్ల్యూవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా వారిలో మనోధైర్యం నింపాలన్నారు. రాత్రి వేళల్లో వసతి గృహ వాచ్‌మెన్ పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలోని ప్రతి బీసీ అభివృద్ధి శాఖలోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. సమావేశంలో బీసీ అభివృద్ధి శాఖ ఏవో సంజీవ్, జిల్లాలోని హెచ్‌డబ్ల్యూవోలు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా రాజలింగు

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు గురువారం అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల బదిలీలో భాగంగా ఇక్కడ జిల్లా మైనార్టీ అధికారిగా కొనసాగిన రమేశ్ రాథోడ్ బాన్సువాడకు బదిలీపై వెళ్లారు. రాజలింగుకు ఆ శాఖ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

బేల: మారుమూల గ్రామాల అభివృద్ధే ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మండలంలోని మణియార్‌పూర్ శివారులో రూ.7.10కోట్ల వ్యయంతో హైలెవల్ వంతెన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలోని 353బి జాతీయ రహదారి మార్గంలోని దహెగాం క్రాస్‌రోడ్డు నుంచి జైనథ్ మండలంలోని కాప్రి క్రాస్‌రోడ్డు వరకు విస్తరణ పనుల కోసం రూ.60 కోట్ల అంచనా ఉందని, మొదటి విడతగా రూ.25కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. ఆర్‌అండ్‌బీ నర్సయ్య, డీఈ సురేశ్, బీజేపీ నాయకులు దత్తా నిక్కమ్, ఠాక్రే మురళీధర్, బోనిగిరి వార్ గణేష్, రామెల్లి మోరేశ్వర్, ఫైజుల్లాఖాన్, సామ రూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు వసతులు కల్పించాలి

జైనథ్: మార్కెట్‌యార్డులో రైతులకు తాగునీరు, భోజన వసతిని కల్పించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని మార్కెట్‌యార్డులో కొనసాగుతున్న సోయా కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జైనథ్, బేల మండలాల్లో ఎక్కువగా సోయా సాగవుతోందన్నారు. స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, మూగజీవాల తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మధుకర్, సొసైటీ సీఈవో గంగన్న, బీజేపీ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, రాకేశ్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అశోక్, రమేశ్, ముకుంద్ రావ్ పాల్గొన్నారు.

యువతకు తోడ్పాటు అందించడం అభినందనీయం



గ్రంథాలయం ప్రారంభిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

తాంసి: యువత చదువుకు తోడ్పాటు అందించడం అభినందనీయమని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహోత్ అన్నారు. గురువారం మండలంలోని కప్పర్ల గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. యువత కోసం ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో తాంసి జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ కౌడాల భాగ్యలక్ష్మి, సంతోష్, సదానంద్, మహేందర్, గంగన్న, నారాయణ పాల్గొన్నారు.